# MR - 20

## SELF ASSESSMENT TERM 1 MODEL PAPER - 2024 - 2025

### ప్రథమ భాష - తెలుగు

తరగతి : 9 ] (గరిష్ఠ మార్కులు : 100) [సమయం : 3.15 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలుంటాయి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 3.00 గంటల సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా గుండ్రంగా రాయాలి.

---

### విభాగం - I

**అవగాహన - ప్రతిస్పందన : (32 మార్కులు)**

1) కింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా

సర్వతీర్థాభిగమనంబు, సర్వవేద
సమధిగమము సత్యంబుతో సరియుఁగావు
ఎఱుఁగు మెల్ల ధర్మంబుల కెందుఁబెద్ద
యండ్రు సత్యంబు ధర్మజ్ఞులైన మునులు.

ప్రశ్నలు :-

అ) సత్యంతో సమానము కానివి ఏవి?
ఆ) అన్ని ధర్మాల్లో కెల్లా గొప్ప ధర్మం ఏది?
ఇ) సత్యం గొప్పతనాన్ని తెల్పినవారు ఎవరు?
ఈ) పై పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

(లేదా)

నీవు చెప్పినయట్లు రాజీవనేత్రు
పాద పద్మంబు లాశ్రయింపగఁ జనుట
పరమ శోభనమా చక్రపాణికిపుడు
గానుకేమైనఁ గొంపోవఁ గలదె మనకు.

ఉ) పై పద్యంలోని మాటలు ఎవరివి?
ఊ) ఎవరి పాదపద్మాలను ఆశ్రయించుట పరమశోభనం?
ఋ) కుచేలుడు, చక్రపాణి కోసం ఏమి తీసుకుపోవాలని అంటున్నాడు?
ౠ) పై పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

[ Turn Over

Scanned with CamSca

2) కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా

నా చిన్నప్పుడు మీరు ఒక టిన్ను పెట్టెలో 'అ, ఆ' పుస్తకం, పలక, బలపం తెచ్చి పెట్టడం నా మనస్సులో చెరగని ముద్ర. నా చేత 'అ, ఆ' లు దిద్దించడం చక్కని ముద్దబంతి పువ్వులాంటి, ముత్యాలకోవలాంటి గుండ్రని అక్షరాలతో బొండు పుస్తకంలో దక్షయజ్ఞం, బంగారు రాజు కథలాంటి కథలు గుర్తుకొస్తున్నాయి. మీరు రాసిన తెలుగు కథలు - మనిషి తనకు కావాలసిన దానికంటే ఎక్కువ కోరుకోవడం తప్పనీ దురాశ దుఃఖానికి చేటనీ, పిలవని పేరంటానికి వెళ్ళకూడదనీ, ఇప్పటికీ మనసులో హత్తుకుని ఉండి పోయిన కథలు నాన్నా అవి.

ప్రశ్నలు:-

అ) రచయిత్రి మనసులో చెరగని ముద్రవేసిన విషయం ఏది?

ఆ) కథల పుస్తకాల్లోని అక్షరాలు ఎలా ఉన్నాయి?

ఇ) రచయిత్రికి ఎలాంటి కథలు గుర్తుకొస్తున్నాయని చెప్పింది?

ఈ) పై గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

3) ఉపవాచకం నుండి ఇచ్చిన క్రింది సంఘటనలు ఏ స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించినవో రాయండి. 8 మా

అ) 1878వ సంవత్సరంలో 'ది హిందూ' పేరుతో ఒక ఆంగ్ల దినపత్రిక స్థాపించారు.

ఆ) వారు స్థాపించిన 'అమృతాంజనం' దేశ ప్రజలకు అందిన అమూల్యమైన ఔషధం.

ఇ) ఆమె దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకూ బంగారు నగలు ధరించనని ప్రతిజ్ఞ చేశారు.

ఈ) వారు ఆంధ్రరాష్ట్రానికి తొలి సభాపతిగా సేవలందించారు.

4) కింది గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా

ఒక సమాచారాన్ని లేదా ప్రత్యేక అంశాలను అందరికీ తెల్పడమే కరపత్రం ప్రధాన ఉద్దేశం. కరపత్రంలో సాధారణంగా వాడుకభాష ఉంటుంది. కరపత్రాలు వేసినవాళ్ళు రాసినవాళ్ళ పేర్లుగాని, ముద్రణాలయం పేరుగాని కరపత్రాలలో ఉండాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సామాజిక ప్రయోజనాలున్న అంశాలను సామాన్య ప్రజానీకానికి చేరవేయడానికి కరపత్రం ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడుతుంది. కరపత్రం మనిషి భావస్వేచ్ఛకు సంకేతం.

[ Contd... 3rd

Scanned with CamSca

ప్రశ్నలు :-

అ) కరపత్రం ప్రధాన ఉద్దేశం ఏమిటి?

ఆ) కరపత్రంలో సాధారణంగా ఏ భాష ఉంటుంది?

ఇ) కరపత్రం దేనికి సంకేతం?

ఈ) పై గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

## విభాగం - II

### వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 4 = 12

5) 'ఆత్మకథ' పాఠ్యభాగ కవిని గురించి రాయండి.

6) 'లేఖ' ప్రక్రియను వివరించండి.

7) ఆంధ్రభీష్మ న్యాపతి సుబ్బారావు గారి స్వభావం గురించి రాయండి.

ఆ) కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 8 = 24

8) అసమానతలకు తావులేని సమాజం కోసం మనం ఏమి చేయాలో వివరిస్తూ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

స్నేహితుని ఎంపిక చేసుకోవడంలో ఏ యే విషయాలలో జాగ్రత్త వహించాలి?

9) దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి బాల్యం, విద్యాభ్యాసాలను గురించి రాయండి.

(లేదా)

స్వాతంత్ర్య పోరాటంలో దువ్వూరి సుబ్బమ్మగారు నిర్వహించిన పాత్రను గురించి రాయండి.

10) 'మనుషులందరూ సమానమే' అనే అంశంపై ఐదు నినాదాలు రాయండి.

(లేదా)

ఇల్లలకగానే కథలో ఇల్లాలు, స్నేహితురాలిని కలిసిన సందర్భాన్ని సంభాషణ రూపంలోకి మార్చి రాయండి.

[ Turn Over

Scanned with CamScanner

## విభాగం - III

భాషాంశాలు : (32 మార్కులు)

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 9 × 2 = 18

11) దేవా! నీకు వంద వందనాలు 2 మా॥

(పై వాక్యంలో అలంకారాన్ని గుర్తించి రాయండి.)

12) అవనీ చక్రము సంచరింపగ దివంబల్లాడ నాశాచయం 2 మా॥

(గురు లఘువులను గుర్తించి, గణవిభజన చేసి పద్యం పేరు రాయండి)

13) అ) విద్యార్థికి విద్యార్జన తపనగా ఉండాలి. 2 మా॥

(గీత గీసిన పదానికి సరైన అర్థం రాయండి)

ఆ) క్రూరులు మరియు ద్వేషపూరిత స్వభావం కలవారితో స్నేహం చేయకూడదు.

(గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించి, విడిగా రాయండి.)

అ) స్నేహితులు ఆ) నిజాయితీ పరులు

ఇ) మంచివారు ఈ) దయలేనివారు

14) అ) సమరం చేస్తే మరణాలు సంభవిస్తాయి. 2 మా॥

(గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి).

ఆ) అన్నకు చదివిన పద్యం గుర్తు రాలేదు.

(గీతగీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించి విడిగా రాయండి.)

అ) దుఃఖం - బాధ ఆ) జ్ఞాపకం - జ్ఞప్తి

ఇ) సంతోషం - విచారం ఈ) ఆలోచన - ఉపాయం

15) అ) అమ్మ బాస లోనే నేను మాట్లాడతాను. 2 మా॥

(గీతగీసిన పదానికి ప్రకృతి పదం రాయండి)

ఆ) తలపెట్టిన కార్యమును సాధించాలి.

(గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి)

అ) కబ్బము ఆ) కర్జము ఇ) కన్నె ఈ) కయిత

[ Contd... 5th

Scanned with CamSca

16) అ) కాలం వృథా చేయకూడదు. 2 మా॥
(గీతగీసిన పదానికి నానార్థాలు రాయండి)

ఆ) వర్షంలో తడవ కూడదు.
(గీతగీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)

అ) ఆకాశం - వస్త్రం ఆ) వాన - సంవత్సరం
ఇ) క్షీరము - భాగం ఈ) సుధ - పాలు

17) అ) దుష్యంతుని పుత్రుడు భరతుడు. 2 మా॥
(గీతగీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి)

ఆ) అర్జునుడి గురువు ద్రోణాచార్యుడు.
(గీతగీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి)

అ) విశ్వమునకు నాథుడు (శివుడు)
ఆ) అజ్ఞానమనే అంధకారమును ఛేదించువాడు (ఉపాధ్యాయుడు)
ఇ) మరణం లేనివారు (దేవతలు)
ఈ) సర్వభూముల పట్ల స్నేహభావం కలవాడు (సూర్యుడు)

18) ఉపాధ్యాయుడు మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని భుజంతట్టాడు. 2 మా॥
(వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయండి)

19) ఉర్రూతలూగించు - ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. 2 మా॥

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 14 x 1 = 14

20) పూర్వం ఉత్తరాలు ద్వారా సమాచారం పంపేవారు.
(గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి) 1మా॥

21) పర + ఉపకారం (సంధి పదాలను కలిపి రాయండి) 1 మా॥

22) తల్లిదండ్రులు చెప్పినట్లు వినాలి.
(గీతగీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి.) 1 మా॥

అ) గసడదవాదేశ సంధి ఆ) సరళాదేశ సంధి
ఇ) యడాగమ సంధి ఈ) వృద్ధి సంధి

[ Turn Over

Scanned with CamSca

23) <u>ఎర్ర గులాబి</u> చూడ ముచ్చటగా ఉంది. 1 మా॥
(గీతగీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి)

24) దుర్మార్గులకు <u>ఇహపరములు</u> ఉండవు. 1 మా॥
(గీతగీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)

అ) ద్వంద్వ సమాసం
ఆ) ద్విగు సమాసం
ఇ) అవ్యయీభావ సమాసం
ఈ) బహువ్రీహి సమాసం

25) దీపంబు వలన నొండొక దీపము ప్రభవించును. 1 మా॥
(ఈ వాక్యానికి సరియైన ఆధునిక భాషాపరివర్తనం గుర్తించి రాయండి.)

అ) దీపము వల్ల మరొక దీపంబు ప్రభవిస్తుంది.
ఆ) దీపాలు వల్ల దీపాలు ప్రభవిస్తాయి.
ఇ) దీపం వల్ల మరొక దీపం ప్రభవిస్తుంది.
ఈ) దీపంబు వలన మరోదీపం వెలుగుతుంది.

26) ఇల్లలికే సంబరంలో పేరు మరిచిపోయింది. 1 మా॥
(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి)

27) కింది పదాలలో వ్యతిరేకార్థాన్ని ఇచ్చే క్రియను గుర్తించండి 1 మా॥

అ) వింటూ ఆ) వినక ఇ) విని ఈ) వింటే

28) తమ్ముడు ఉదయాన్నే నిద్ర లేచాడు. తమ్ముడు వ్యాయామం చేశాడు. 1 మా॥
(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్టవాక్యంగా మార్చి, రాయండి)

29) గోపి మొక్కను నాటాడు.
(సరియైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి) 1 మా॥

అ) మొక్కలు నాటుతున్నాడు గోపి.
ఆ) గోపి చేత మొక్క నాటబడింది.
ఇ) గోపి మొక్కలు నాటమంటున్నాడు.
ఈ) గోపి మొక్కలు నాటుతుంటాడు.

[ Contd... 7th

Scanned with CamSca

30) నాన్న కోసం ఎవరు వచ్చారు? (ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి) 1మా॥

31) అమ్మవంట బాగా చేయగలదు. (ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి)1మా॥

అ) సందేహార్థకం
ఆ) హేత్వర్థకం
ఇ) ప్రశ్నార్థకం
ఈ) సామర్థ్యార్థకం

32) బస్సులో చేతులు బయట పెట్టవద్దు.
(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి) 1 మా॥

33) ఆహా! ఆ చిత్రం ఎంత బాగుందో!
(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి) 1 మా॥

అ) అనుమత్యర్థకం
ఆ) నిషేధార్థకం
ఇ) ఆశ్చర్యార్థకం
ఈ) ప్రశ్నార్థకం

Scanned with CamSca